




# "DRUG MENACE NEEDS TO BE ERADICATED FROM THE SOCIETY; STUDENTS SHOULD TAKE ACTIVE PART IN FIGHTING DRUGS : CP D.S. CHAUHAN"

**(Capital Information)**

**Hyderabad**, Jan 11 : Aiming at raising public awareness on drug use and it's prevention, Rachakonda Commissionerate, organised an Anti -Drug Awareness campaign today at SYR convention hall, Meerpet.

Speaking on the occasion, the Chief Guest of the program, Smt. Sabitha Indra Reddy, Minister for Education, Telangana emphasised on how the usage of drugs has been adversely affecting the society and especially the youth. She assured that the State Government is committed to eradicate any type of drug abuse. She exhorted police to make fight against drugs, a social responsibility and involve everyone to make it a social movement to achieve the goal of Drug-Free Telangana.





Rachakonda CP, D.S. Chauhan, IPS urged the students not to try drugs even once in their lifetime. While assuring the students, he said "we will take awareness drives in all colleges and hostels. Simultaneously, we will take stringent measures to destroy the entire drug chain, right from the dealers, drug peddlers to consumers". He mentioned that Rachakonda police have till now booked a total of 9 cases since the year beginning in which, a total of 6.315 kgs of ganja, 12 LSD, 36 grams of Meth and a total of 10 drug peddlers and consumers have been arrested.

DCP LB Nagar, Sunpreeth Singh IPS., DCP Saleema IPS., She Teams, Addl. DCP Shameer CAR Amberpet, ACP Vanasthali puram Purushotham Reddy, Mayor and Deputy Mayor of Meerpet, Table Tennis Player Naina Jaiswal and students from various educational institutions attended the program.

Telangana Today

# Make fight against drugs a social movement: Sabitha

CITY BUREAU
Hyderabad

With an aim to increase public awareness on drug abuse and its prevention, the Rachakonda Police started an anti-drug campaign here on Wednesday.

The first programme was held at the SYR Convention Hall in Meerpet and inaugurated by Education Minister P Sabitha Indra Reddy in the presence of senior police officials.

Speaking during the programme, the Minister said the State government was committed to eradicating drug abuse and exhorted the police to make the fight against drugs a social responsibility and involve everyone to make it a social movement to achieve the goal of 'Drug-Free Telangana'.

Rachakonda Police Commissioner D S Chauhan urged the students not to try drugs even once in their lifetime. He said the police would carry out awareness drives in all colleges and hostels and added, "Simultaneously, we will take stringent measures to destroy the entire drug chain, right from the dealers, drug peddlers to consumers."

Since the beginning of the year, Rachakonda Police booked nine drug-related cases and seized 6.315 kilograms of ganja, 12 LSD, and 36 grams of MDMA, he said. A total of 10 drug peddlers and consumers have been arrested.

## MAN HELD FOR SELLING GANJA

**HYDERABAD:** The sleuths of the Market police station, Secunderabad, on Wednesday caught one person for selling ganja and seized 185 gm of the contraband from him.

The arrested person Nurnabi Shaik (24) of Monda Market and a native of West Bengal, was procuring the contraband from Suri alias Sai, a resident of Dhoolpet, and selling it, DCP (North) Chandana Deepthi said. On information, a team from the Market police station caught him near Gandhi statue in Monda Market and seized the ganja from him. A case under NDPS Act was registered against him.

# మాదకద్రవ్యాల మత్తులో జీవితం చిత్తు

- మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- 'యాంటీ డ్రగ్స్-ఉమెన్స్ సేఫ్టీ' అంశంపై అవగాహనా సదస్సు




**నవతెలంగాణ-మీర్‌పేట్**

మాదకద్రవ్యాల మత్తులో పడి యువత జీవితాన్ని పాడు చేసుకోవద్దని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. బుధవారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో 'యాంటీ డ్రగ్స్-ఉమెన్స్ సేఫ్టీ' అంశంపై విద్యార్థులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, రాచకొండ పోలీస్ కమిషనర్ డీఎస్ చౌహాన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేధిత మత్తు పదార్థాలకు (డ్రగ్స్) యువత దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాల మత్తులో యువతీ యువకులు నేరాలకు పాల్పడి సమాజంలో నేరస్తులుగా మారవద్దని సూచించారు. డ్రగ్స్ వాడిన రవాణా చేసిన చట్టరీత్యా నేరమని అందుకు కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. చట్ట ప్రకారం హెరాయిన్, కొకైన్, గంజాయి లాంటి మత్తు పదార్థాలు ఒక్కసారి అలవాటు పడితే వాటిని మర్చిపోవడం చాలా కష్టమని అందుకు వాటికి దూరంగా ఉండాలన్నారు. యువత చెడు దారుల్లో ఉండకుండా సరైన మార్గంలో నడుచుకోవాలని చెప్పారు. గంజాయి అమ్ముతూ లేక రవాణా చేస్తూ పట్టుబడ్డా గరిష్ఠంగా 20 ఏండ్ల వరకు శిక్ష ఉంటుందన్నారు. కొన్ని సమయాల్లో మరణశిక్షలు పడే అవకాశం ఉందన్నారు. ఈ మత్తు పదార్థాలు మానవుని మెదడుపై నేరుగా ప్రభావం చూపుతుందన్నారు. విచక్షణ కోల్పోతున్నారన్నారు. ఉన్నత చదువులు చదువుకుని తమ భవిష్యత్తుకు మంచి బాటలు వేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీపీ సన్ ప్రీత్ సింగ్, షీ టీమ్స్ సలీమా, మీర్‌పేట్ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నేహా జైస్వాల్, రాష్ట్ర గ్రంథాలయ చైర్మెన్ శ్రీధర్, మోటివేషనల్ ఉపన్యాసకులు కృష్ణ చైతన్య రెడ్డి, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్లు, సబ్ ఇన్‌స్పెక్టర్స్, కానిస్టేబుల్స్, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో షీటీం బాగా పనిచేస్తుంది

- డ్రగ్స్ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలి
- విద్యాశాఖ మంత్రి సబితా రెడ్డి
- విద్యార్థులు సోషల్ మీడియా ఫోన్‌కు దూరంగా ఉండాలి
- రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి, సీపీ చౌహాన్ తదితరులు



సదస్సుకు హాజరైన విద్యార్థులు, విద్యార్థినులు



మంత్రి సబితకు జ్ఞాపికను బహుకరిస్తున్న సీపీ

బాలాపూర్,జనవరి11 (ప్రభ న్యూస్) : కళాశాల విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా ఆదిలోనే అంతం చేసేందుకు పోలీస్ వ్యవస్థ కట్టుదిట్టంగా పనిచేస్తుందని, రాష్ట్రంలో షీటీం బాగా పనిచేస్తుందని, ఆడపిల్లలు తల్లిదండ్రులకు చెప్పుకోలేని విషయాలు కూడా షీటీం పంచుకుంటున్నారని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని, జిల్లెలగూడలోని సామయాదిరెడ్డి కన్వెన్షన్‌హాల్‌లో రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధక అవగాహన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యాశాఖ మంత్రిపి సబితా ఇంద్రారెడ్డి, రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్, సైనా నెహ్వాల్, డీసీపీ సన్‌ప్రీత్‌సింగ్, పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ... డ్రగ్స్ నిర్మూలించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని కళాశాలలో ర్యాగింగ్ ను ఏ విధంగా నిర్మూలించిందో అదేవిధంగా డ్రగ్స్ వాడకాన్ని కూడా నిర్మూలించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. డ్రగ్స్‌ను వాడి విద్యార్థులు జీవితాలను నాశనం చేసుకోవద్దని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ప్రతి విద్యార్థిని దగ్గర షీటీం ఫోన్ నెంబరు ఉండాలన్నారు. రాష్ట్రంలో షీటీం బాగా పనిచేస్తుందని తెలిపారు. డ్రగ్స్ వాడకం కళాశాల నుండి పాఠశాలకు చేరకముందుకే కట్టుదిట్ట చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. రాచకొండ కమిషనర్ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలించేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు విద్యార్థులు డ్రగ్స్ వాడటానికి దూరంగా ఉండాలన్నారు. సోషల్ మీడియా ఫోన్లకు విద్యార్థులు దూరంగా ఉన్నప్పుడే జీవితాని బంగారు బాటగా మార్చుకోవచ్చు అన్నారు. రాచకొండ కమిషనరేట్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన మొదటిసారి మహేశ్వరం నియోజకవర్గంలోనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉన్నప్పుడే విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలలో అధిరోహిస్తారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వనస్థలిపురం ఏసీపీ పురుషోత్తం రెడ్డి, మీర్‌పేట్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ రెడ్డి, బాలాపూర్ ఇన్ స్పెక్టర్ భాస్కర్, మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ దుర్గా దీప్లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, కార్పొరేటర్లు కోఆప్షన్ సభ్యులు, విద్యార్థులు భారీగా పాల్గొన్నారు.




# విద్యాసంస్థల్లో డ్రగ్స్‌ను అడ్డుకోవాలి

- మంత్రి సబితా రెడ్డి
- మీర్‌పేటలో స్టూడెంట్లకు అవగాహన సదస్సు

**ఎల్బీనగర్, వెలుగు:** డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. విద్యాసంస్థల్లోకి డ్రగ్స్ విస్తరిస్తున్నాయని, దీనిపై ప్రభుత్వం చాలా సీరియస్‌గా ఉందని పేర్కొన్నారు. రాచకొండ పోలీసుల ఆధ్వర్యంలో మీర్‌పేటలోని ఎస్వైఆర్ కన్వెన్షన్‌హాల్‌లో నిర్వహించిన యాంటీ డ్రగ్ అవేర్‌నెస్ కార్యక్రమానికి మంత్రి సబితతో పాటు రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ నిరోధక అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. అమ్మాయిలను ఎవరైనా వేధిస్తే షీ టీమ్‌లకు ఫిర్యాదు చేయాలని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీసుల పాత్ర చాలా కీలకమైందని, వారు చేస్తున్న కృషిని కొనియాడారు. సీపీ డీఎస్ చౌహాన్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం అత్యంత ప్రమాదకరమని.. ఆరోగ్యం పూర్తిగా దెబ్బతిని, ఆర్థికంగా నష్టపోతారని పేర్కొన్నారు. సెల్ ఫోన్లను సైతం పరిమితంగా వినియోగించాలని, సోషల్ మీడియాలో గుర్తు తెలియని వారితో స్నేహం చేయొద్దని సూచించారు. డ్రగ్స్, సైబర్ మోసాలపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎల్బీ నగర్ డీసీపీ సంప్రీత్ సింగ్, షీటీం డీసీపీ సలీమా, అడిషనల్ డీసీపీ షమీర్, ఏసీపీ పురుషోత్తం రెడ్డి, టేబుల్ టెన్నిస్ ప్లేయర్ నైనా జైస్వాల్ తదితరులు స్టూడెంట్లకు సూచనలు చేశారు.

# డ్రగ్స్ రహిత తెలంగాణ లక్ష్యంగా పటిష్టమైన చర్యలు

**- మంత్రి సబితా ఇంద్రారెడ్డి**




**మన తెలంగాణ/బాలాపూర్:** తెలంగాణను డ్రగ్స్(మాదకద్రవ్యాల) రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, ఈ మేరకు డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపాలని సంబంధిత శాఖల అధికారులకు ముఖ్యమంత్రి కెసిఆర్ ఇప్పటికే ఆదేశాలు జారీచేయడం జరిగిందని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ ఆధ్వర్యంలో మీర్‌పేట్ పరిధిలోని జిల్లెలగూడలో గల ఎస్‌వైఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన యాంటీ డ్రగ్స్, ఉమెన్ అవేర్‌నెస్ ప్రోగ్రాంలో రాచకొండ పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్‌తో కలిసి మంత్రి సబిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత జవితాలను వారికి తెలియకుండానే డ్రగ్స్ కబళిస్తాయని,మాదకద్రవ్యాల బారినపడి చేతులారా తమ బంగారు భవిష్యత్తులను యువత నాశనం చేసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. సమాజం దశ, దిశను నిర్దేశించే విలువైన యువశక్తి డ్రగ్స్ మహమ్మారి బారినపడి నిర్వీర్యం కాకుండా కాపాడుకునేందుకు రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరిస్తుందని అన్నారు. సమాజం నుండి ఇప్పటికే కళాశాలల్లోకి ప్రవేశించిన డ్రగ్స్ పాఠశాలల్లోకి కూడా ప్రవేశిస్తే భవిష్యత్తు ప్రమాదంలో పడేఅవకాశాలు ఉన్నందున డ్రగ్స్‌ను ఆదిలోనే నియంత్రించేందుకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. షీటీమ్స్ ఏర్పాటుతో రాష్ట్రంలో మహిళల భద్రత మరింతగా పెరిగిందని, మహిళలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా నిస్సంకోచంగా షీటీమ్స్‌తో పంచుకోవచ్చని,తప్పనిసరిగా ప్రతి మహిళ వద్ద షీటీమ్స్ నెంబరు ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యంగా కళాశాలల్లో ర్యాంగింగ్ భూతాన్ని తరిమికొట్టడం జరిగిందని,పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రతి కళాశాలలో తప్పనిసరిగా ఒక కౌన్సిలర్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.పోలీస్ కమీషనర్ డిఎస్ చౌహాన్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలోనైనా శాంతి,భద్రతలు పరిరక్షించబడితేనే పెట్టుబడులు వచ్చి అభివృద్ధి జరుగుతుందని,అయితే అభివృద్ధితో పాటు కొత్త సమస్యలు కూడా ఉత్పన్నం అవుతాయని అన్నారు. ముఖ్యంగా రాచకొండ కమీషనరేట్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటుందని,యువత సోషల్ మీడియాకు పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా యువత డ్రగ్స్‌కు బానిసలుగా మారి విలువైన తమ జీవితాలను ప్రమాదంలోకి నెట్టకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రంధాలయ సంస్థ ఛైర్మెన్ ఆయాచితం శ్రీధర్‌రావు,ఎల్‌బినగర్‌జోన్ డిసిపి సన్‌ప్రీత్‌సింగ్, రాచకొండ షీటీమ్స్ డిసిపి షేక్ సలీమా, మీర్‌పేట్ కార్పొరేషన్ మేయర్ ముదావత్ దుర్గ,డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, బాలమేధావి నైనాజైస్వాల్, మోటివేషనల్ స్పీకర్లు కృష్ణచైతన్య, వంశీ, మీర్‌పేట్, బాలాపూర్ ఎస్‌హెచ్‌ఓలు మద్ది మహేందర్‌రెడ్డి, బి భాస్కర్, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.